క్లుప్తంగా

దరఖాస్తులకు ఆహ్వానం

చిక్కడపల్లి: కవితలు, ఆటలపోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వైజ్‌క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ సెంట్రల్ చైర్మన్ వైఎస్‌ఆర్‌మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల 11న జరిగే ఈ పోటీలలో 18 నుంచి 40 ఏళ్ల మహిళలు దరఖాస్తులను వచ్చేనెల 4 లోపు పంపాలన్నారు. మరిన్ని వివరాలకు 9849569626 నంబరును సంప్రదించాలని కోరారు.

కులగణనపై కేంద్రం మౌనం వీడాలి


కుమారస్వామి

కాచిగూడ: కుల ఆధారిత జనాభా గణన చేయాలని చాలా కాలంగా డిమాండ్ ఉన్నా.. కేంద్రప్రభుత్వం దీన్ని దాట వేస్తూ.. కాలయాపన చేస్తోందని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి అన్నారు. కులగణన అంశంపై కేంద్ర ప్రభుత్వం మౌనం వీడాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం నారాయణగూడలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాలకు న్యాయం జరగాలంటే కులగణన జరగాల్సిందేనన్నారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు ఉచిత మాక్ టెస్టులు

చిక్కడపల్లి: గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలు వచ్చే నెల 11న జరుగుతున్న క్రమంలో ఈ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు 3 ఉచిత గ్రాండ్ మాక్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు అమిగోస్ 21 సెంచరీ ఐఏఎస్ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రిలిమ్స్ పరీక్ష ఇప్పటికే ఓసారి వాయిదాపడిన నేపథ్యంలో అభ్యర్థులకు మానసిక స్థైర్యం నింపి వారిలో ఆత్మవిశ్వాసం నింపాలనే సంకల్పంతో ఈ మాక్‌టెస్ట్‌లను వచ్చేనెల 1,4,7 తేదీలలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అశోక్‌నగర్‌లోని సంస్థ కార్యాలయ సెమినార్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత రిజిస్ట్రేషన్ తదితర వివరాలకు 040-35052121, 9000230735 నంబర్లను సంప్రదించాలన్నారు.

'ఎన్‌డీఆర్‌ఎస్' నూతన కమిటీ


నూతన కమిటీతో సంఘ్ జాతీయ కన్వీనర్ శ్రీనివాస్

నల్లకుంట: అంబేద్కర్ శతాబ్ది భవన్‌లో ఎన్‌డీఆర్‌ఎస్ కార్యవర్గ సమావేశం నిర్వహించి నూతన కమిటీని నియమించారు. ఈ సందర్భంగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లను అమలు చేయాలని 'నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్' (ఎన్‌డీఆర్‌ఎస్) జాతీయ కన్వీనర్ శ్రీనివాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నూతన కమిటీని ప్రకటించారు.

- ఏపీ ఉమ్మడి గుంటూరు పిడుగురాళ్లకు చెందిన కంబంపాటి రాము నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిద్దిపేటకు చెందిన విజయ్‌గణేష్ జాతీయ కార్యదర్శి, వనపర్తికి చెందిన బండలయ్యను జాతీయ సంయుక్త కార్యదర్శిగా నియమించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, సంయుక్త కార్యదర్శి ఏదునూరి వీరన్న పాల్గొన్నారు.

వడ్డెర సంక్షేమానికి కృషి


మంత్రి తలసానితో వడ్డెర సంఘం నేతలు

చిక్కడపల్లి: వడ్డెర సంక్షేమానికి కృషి చేస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ నిర్వాహకులు మంత్రి తలసానిని సోమవారం కలిసి ఘనంగా సన్మానించారు. వడ్డెర్లను ఆర్థిక, విద్యాపరంగా ఆదుకోవాలని సీఎం ఆలోచన చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ట్రస్ట్ సభ్యులు సత్యనారాయణ, అంతయ్య, కృష్ణయ్య, స్వామి, శేఖర్, నర్సింహ, అనంతరావు, శ్రీకాంత్, వెంకట్, శివభూపతి, సాయికృష్ణ పాల్గొన్నారు.

బీజేపీ సీనియర్ నేత రమేష్‌యాదవ్‌కు ఘన నివాళి



కవాడిగూడ: బీజేపీ సీనియర్ నాయకులు, మహంకాళి జిల్లా కార్యవర్గసభ్యులు, దోమలగూడ గగన్‌మహల్‌కు చెందిన సలాంద్రి రమేష్ యాదవ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. సోమవారం దోమలగూడ గగన్‌మహల్‌లోని ఆయన నివాసంలో దశదినకర్మను నిర్వహించారు. పార్టీ శ్రేణులు, బంధుమిత్రులు పెద్దసంఖ్యలో హాజరై రమేష్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డివిజన్ అధ్యక్షుడు మహేందర్‌బాబు, వెంకటేష్, రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌ముదిరాజ్, కుమార్‌గౌడ్, శ్రీను, పరిమళ్, వాసు, పరశురామ్, అనిల్, సాయి, రమేష్ ఉన్నారు.

దుర్వాసన భరించేదెలా ?

- ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకోని అధికారులు
- దుర్గంధంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: నిత్యం డ్రైనేజీ కంపుతో తీవ్ర ఇబ్బందిపడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ హౌజ్‌ఫెడ్ ప్రధాన కార్యాలయం ఎదుటు నిత్యం డ్రైనేజీ పారుతుండటంతో దుర్వాసనను భరించలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు.

రద్దీ ప్రాంతం అసౌకర్యం..

రూ. 5 భోజనం, మరో వైపు సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నిత్యం రద్దీగా ఉండే ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురౌతున్న ఈ సమస్యను పరిష్కరించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- గతంలో హౌజ్‌ఫెడ్ డైరెక్టర్ బలినేని కిషన్‌రావు, బీఆర్‌ఎస్ రాంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డిల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు.


హౌజ్‌ఫెడ్ కార్యాలయం వద్ద పొంగిపోర్లుతున్న డ్రైనేజీ

ఆదేశాలు బేఖాతరు..

- డ్రైనేజీ మరమ్మత్తులను చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశించారు. అయినా.. అధికారుల నిర్లక్ష్యంతో చాలా ఏళ్లుగా డ్రైనేజీ పొంగిపోర్లుతుందని స్థానికులు వాపోతున్నారు.
- హౌజ్‌ఫెడ్ కార్యాలయం సమీపంలో ఉన్న భగత్ సింగ్‌బస్తీ నుంచి నిత్యం డ్రైనేజీ పొంగిపోర్లుతోంది. ఈ డ్రైనేజీకి ప్రత్యేకమైన సదుపాయంలేకపోవడంతో ఒకే దగ్గర డ్రైనేజీ నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది.
- ప్రస్తుతం పరిస్థితి ఇలాగే ఉంటే.. వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థపై స్థానికులు భయాందోళకు గురౌతున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. హౌజ్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్‌రావు, మన్నెదామోదర్ రెడ్డి, రఫీ అహ్మద్, కూరగాయల శ్రీను, ఎం.వీ. జనార్దన్, కృష్ణ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి..

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ అభయాంజనేయస్వామి దేవాలయం పరిసర ప్రాంతాల్లో గత రెండు నెలలుగా కలుషిత తాగునీరు సరఫరా అవుతోందని ఈ సమస్యను పరిష్కరించాలని బస్తీవాసులు ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. తాగునీటి బాటళ్లలో నిరసన తెలిపారు. గతంలో అనేక సార్లు ఫిర్యాదులు చేసినా జలమండలి అధికారులు పట్టించుకోలేదన్నారు. కలుషిత నీటిని తాగడం వల్ల చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యాల బారినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆనంద్‌కుమార్, శ్రీను నాయుడు, పలువురు మహిళలు పాల్గొన్నారు.


జలమండలి ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన చేపడుతున్న రాంనగర్ వాసులు

కమ్యూనిటీహాల్‌ను యథాతథంగా కొనసాగించాలి


మాట్లాడుతున్న రాకేష్‌కుమార్, నర్సింగ్‌రావు

చిక్కడపల్లి: పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్న గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌ను యథాతథంగా కొనసాగించాలని స్థానిక ఎస్సార్టీ, టీఆర్టీ కాలనీవాసులు అధికారులు కోరారు. సోమవారం జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో రెసిడెన్షియల్ అసోసియేషన్, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, రెసిడెన్షియల్ అసోసియేషన్ నాయకులు మారిశెట్టి నర్సింగ్‌రావు, జగదీశ్‌బాబు, సీహెచ్ సాయిలు, సత్యనారాయణలు మాట్లాడారు. ప్రజలకు ఉపయోగపడుతున్న కమ్యూనిటీహాల్‌ను వార్డు కార్యాలయంగా మారిస్తే ప్రజలకు శుభకార్యాలు చేసుకునేందుకు స్థలం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీహాల్ యధావిధిగా కొనసాగించేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఎలాంటి ప్రతిపాదనలు లేకపోయిన అధికారులు జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌ను వార్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, పీఎస్ శ్రీనివాస్, జీ.సురేందర్, మల్లేష్, మధుకర్, దేవయ్య, పరుశురాం, మహేందర్, శ్రీహరి, సురేందర్ తదితరులున్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి


సాంస్కృతిక నృత్యాన్ని తిలకిస్తున్న దృశ్యం

కాచిగూడ: శాస్త్ర సాంకేతిక రంగాల్లో విస్తృతమవుతున్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని జాహ్నవి విద్యాసంస్థల చైర్మన్ ఎ.పరమేశ్వర్ పిలుపునిచ్చారు. జాహ్నవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల సికింద్రాబాద్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శాస్త్రీయ దృక్పథానికి విజ్ఞానాన్ని జతచేస్తే ఉజ్వల భవిష్యత్తు ముందుంటుందని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు చైర్మన్ పరమేశ్వర్, వైస్‌చైర్మన్ లక్ష్మీలు తమ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, పలు అంతర్జాతీయ రికార్డులు సాధించిన విద్యార్థిని ఘన సంతోషిణిరెడ్డి కరాటేలో పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఎ.లక్ష్మి, నర్సింగ్‌రావు, రాజేష్, కళాశాల లెక్చరర్స్, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రమాదాల జాగ్రత్తలపై అవగాహన


మాక్‌డ్రిల్‌లో సిబ్బంది, కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్

కాచిగూడ: హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రమాదాలు జరిగినప్పుడు విపత్కర పరిస్థితుల్లో ప్రజలను కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు, సిబ్బంది మాక్ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. 'నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్' (ఎన్‌డీఆర్‌ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో షేక్‌పేట్ బెటాలియన్ టీమ్ కమాండర్ గోపాల్ మీనా, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫైర్ సర్వీస్ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ ఎన్.ప్రవీణ్‌కుమార్, ఫారెస్ట్ ఆఫీసర్ రమేష్ నాయక్, నెహ్రూయువ కేంద్రం హైదరాబాద్ జిల్లా అధికారి కుష్బు, భగవాన్‌దాస్, నర్సింగ్‌రావులతో మాక్ డ్రిల్‌లో పాల్గొన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలను కాపాడే పలు అంశాలపైన అవగాహన కార్యక్రమం చేపట్టారు. కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, హిమాయత్‌నగర్ తహసీల్దార్ మల్లేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హర్షయాదవ్, బీజేపీనేతలు శిరీష, భీంరాజ్, ఆర్.సంతోష్, సూరి, రవియాదవ్ తదితరులున్నారు.

సమస్యలు ఉంటే కార్యాలయానికి ఫోన్ చేయండి.!

చిక్కడపల్లి: ప్రజా సమస్యలు ఉంటే కార్పొరేటర్ కార్యాలయానికి ఫోన్ చేయాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్ కోరారు. 'ప్రజల వద్దకే కార్పొరేటర్' కార్యక్రమంలో భాగంగా సోమవారం అరుంధతీనగర్, సబర్మతీనగర్ బస్తీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని పలు బస్తీల్లో షాబాద్‌బండల ఫ్లోర్లింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని పనులు ప్రారంభమవుతాయన్నారు. బస్తీల్లో డ్రైనేజీ వ్యవస్థ, కలుషిత తాగునీటి సరఫరా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. సమస్యలు ఉంటే తమ కార్యాలయం నంబరు 7799819991ను సంప్రదించాలన్నారు. వినయ్‌కుమార్, మహమూద్, ఉమేష్, నవీన్‌కుమార్, సురేష్, రహమత్‌అలీ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



కాచిగూడ: వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు హిమాయత్‌నగర్‌లోని బాలాజీభవన్ వద్ద ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం స్వామివారిని ఉదయం గజవాహనం, సాయంత్రం గరుడ వాహనంపై ఊరేగించారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహించారు. భక్తులతో పాటు స్థానిక కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్ పాల్గొన్నారు.

జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం !

చిక్కడపల్లి: కార్మికశాఖ డీసీఎల్ (డిప్యూటీ లేబర్ కమిషనర్) ఎస్.చంద్రశేఖర్‌గౌడ్‌కు రెండో జాతీయ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో 55 కిలోల విభాగంలో గోల్డ్‌మెడల్ దక్కింది. శని, ఆదివారాల్లో చిక్కడపల్లి పీఅండ్‌ టీకాలనీ బీఎస్ఎన్‌ఎల్ కమ్యూనిటీహాల్‌లో తెలంగాణ మాస్టర్స్ వెయిట్‌లిఫ్టింగ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో ఆయన పాల్గొన్నారు. శివ్ ఛత్రపతి శివాజీ అవార్డు గ్రహీత ఉదయ్‌శెట్టి, అసోసియేషన్ చైర్మన్, రాచకొండ పోలీస్ కమిషనర్ కార్యాలయం ఎఏఓ ప్రదీప్‌కుమార్, అధ్యక్షులు పీవీఆర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి శృతిరావు, అర్జున అవార్డుగ్రహీతలు భారతిసింగ్, కెప్టెన్ పరంజిత్ శర్మ, అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టర్ రాజు శర్మలు ఆయన గోల్డ్‌మెడల్‌ను అలంకరించి అభినందించారు.

బలమైన శక్తిగా వైఎస్‌ఆర్‌టీపీ

ముషీరాబాద్: వైఎస్‌ఆర్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల నేతృత్వంలో రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి బలమైన శక్తిగా రూపొందిస్తామని వైఎస్‌ఆర్‌టీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ శాంతరాజ్ అన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్రంలో వైఎస్‌ఆర్‌టీపీ మరింత విస్తరించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ కమిటీల ద్వారా క్రిస్టియన్ మైనార్టీ విభాగాన్ని 17 మందితో స్టేట్ లెవల్ బాడీని నియమించామన్నారు. న్యాయసలహాదారులుగా సాయికృష్ణమోహన్, రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్‌గా శ్యాముల్ సుధీర్, సామ్‌సన్ కోనా, రాష్ట్ర సెక్రటరీగా విలియమ్‌కుమార్ మోజెస్, జాయింట్ సెక్రటరీ అలగ్జాండెర్ కిరణ్‌కుమార్, శ్యాముల్, వినయ్‌రాజా, జోనదన్, రాష్ట్ర కన్వీనర్ సునీతాభూషణ్, హైజాక్ పీటర్, రాష్ట్ర కో-కన్వీనర్ అంథోనీ జోసఫ్‌అమిత్, రవీందర్‌బాబు, రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా స్మిత, ప్రవీణ్‌రాజ్, సాగర్ భరద్వాజ్ మండల స్థాయిలో 70 మందిని నియమిస్తున్నట్లు డేవిడ్ శాంతరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు.

బీఆర్‌ఎస్‌పీ అధ్యక్షుడిగా పద్మారావు

కాచిగూడ: బహుజన రిపబ్లికన్ సోషలిస్టు పార్టీ (బీఆర్‌ఎస్‌పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా హైకోర్టు న్యాయవాది పద్మారావు, ట్రెజరర్‌గా వేణు గోపాల్‌ను నియమించినట్లు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సురేష్ నూనె ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలోనే పూర్తి స్థాయిలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో అభ్యర్థులను పోటీలోకి దింపుతున్నట్లు ప్రకటించారు. బహుజనులపై రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్యరంగాల్లో వివక్ష కొనసాగుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఎమ్మెల్యేలు, ఎంపీలు వారి బాధ్యతలు మరిచారని సమస్యలపై మాట్లాడటం లేదని మండిపడ్డారు.

జోగి కులస్తుల సమస్యలను పరిష్కరించాలి

ముషీరాబాద్: జోగి కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర జోగి కులసంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోగా.. అధ్యక్షుడిగా ఎం.ఎస్.నరహరి, జనరల్ సెక్రటరీగా జోగి వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్‌గా వెంకటేష్, నర్సింహ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రావణ్‌కుమార్, శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలుగా శ్రీనివాస్, నారాయణ, బాలకృష్ణ, రాజు, ఫైనాన్స్ సెక్రటరీగా శ్రీహరి ఎన్నికయ్యారు. నరహరి మాట్లాడుతూ.. జోగి కులస్తులు వంశపారపర్యంగా వనమూలికలను గుర్తిస్తూ.. సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారన్నారు. జోగి కులస్తుల వృత్తి దెబ్బతినకుండా వనమూలికలు అంతరించిపోకుండా రాష్ట్రప్రభుత్వం ఐదెకరాల స్థలం కేటాయించి వనమూలిక చెట్లను పెంచాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్, మల్లప్ప, మల్లికార్జున్, శ్యామ్‌సుందర్, శ్రీనివాస్ తదితరులు ఎన్నికల్లో గెలిచిన నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు.

'రెజ్లర్లపై బలప్రయోగం మానవ హక్కుల ఉల్లంఘనే' !

న్యాయపోరాటం చేస్తున్న మహిళా రెజ్లర్లపై దాడి, అరెస్టులు అక్రమం : పీఓడబ్ల్యూ


విద్యానగర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కాచిగూడ: తమకు న్యాయం చేయాలనీ ఢిల్లీలో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళా రెజ్లర్లపై క్రూరమైన బలప్రయోగం చేసి నిర్బంధించడం తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన అని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి నీలిమ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పాలనలో రక్షించాల్సిన పోలీసులే అమానుషంగా వ్యవహరిస్తున్నారని ఆమె మండిపడ్డారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఆందోళనకారులను అణిచివేయడం సరికాదన్నారు. ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద 36 రోజుల పాటు కొనసాగిన మహిళా రెజ్లర్ల నిరసనను మే 28న దారుణంగా అడ్డుకుని అణిచివేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. మహిళల భావవ్యక్తీకరణ, స్వేచ్ఛ, భద్రతతో సహా ప్రాథమిక హక్కులను కూడా కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని దుయ్యబట్టారు. మహిళా రెజ్లర్లపై లైంగిక దోపిడీకి పాల్పడిన ఎంపీ బ్రిజ్ భూషణ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి తక్షణమే అరెస్ట్ చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.

ముషీరాబాద్: న్యాయ పోరాటం చేస్తున్న మహిళా రెజ్లర్లపై అమానుషంగా దాడిచేసి అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) జాతీయ కన్వీనర్ సంధ్య తీవ్రంగా ఖండించారు. వారికి మద్దతుగా పీఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం విద్యానగర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ.. నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవం రోజే మహిళా రెజ్లర్లు సాక్షిమాలిక్, వినేష్‌పోగట్ తదితరులపై పోలీసులు దాడిచేసి అక్రమ నిర్బంధానికి గురిచేసి కేసులు నమోదు చేశారన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ బీజేపీ పార్లమెంట్ సభ్యుడిగా కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంలో సగర్వంగా పాల్గొంటుండగా ఆయనచే లైంగిక వేధింపులకు గురైన మహిళా మల్లయోధులు, క్రీడాకారులు నిరసన వ్యక్తం చేస్తుంటే వారిపై పోలీసులు దాడి చేయడం అమానుషమన్నారు. క్రీడాకారులు, దేశ రాష్ట్రపతికిలేని గౌరవం అభ్యంతరకరమని విమర్శించారు. లైంగిక వేధింపుపై సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర న్యాయవిచారణ జరిపించి మేరీకోమ్ నివేదికను వెల్లడించి తగినచర్యలు చేపట్టాలన్నారు. పోరాడుతున్న మహిళా మల్లయోధులకు రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనురాధా, పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరళ, బండారు విజయ, పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, ధరణి, శ్యామ్, ఝాన్సీ, సర్వేష్, అశోక్, రేణుక పాల్గొన్నారు.

అందరికీ 'దళితబంధు'కు ఐక్య ఉద్యమం !


సదస్సులో మాట్లాడుతున్న గద్ద యాదయ్యమాదిగ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో అందరికీ దళితబంధు వచ్చే వరకు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గద్ద యాదయ్యమాదిగ పిలుపునిచ్చారు. సోమవారం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దళితబంధు పథకంపై రాష్ట్రసదస్సు జరిగింది. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికలకు ముందే ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుల్లో కొంత మందికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేసి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. డీబీఎఫ్ జాతీయ కన్వీనర్ శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకం అసలైన లబ్ధిదారులకు చేకూరడం లేదన్నారు. హుజురాబాద్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం లబ్ధి పొందేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకం రాష్ట్రం మొత్తానికి వర్తింపజేయడంలో విఫలమైందన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, దళిత సంఘాల నేతలు గజ్జల సూర్యనారాయణ, రాములు, విజయలక్ష్మి, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు లాలయ్య, యాదయ్య, సంపూర్ణ తదితరులున్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులతో కరాటే కోచ్ దామోదర్‌నాయక్

కాచిగూడ: కర్ణాటక సాహిత్యమందిర్, కాచిగూడ హెల్త్‌లీగ్‌లోని నాయక్ కరాటే శిక్షణ కేంద్రం విద్యార్థులు సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్‌లో నిర్వహించిన 6వ నేషనల్ లెవల్ 'ఓపెన్ టూ ఆల్ స్టైల్ కరాటే అండ్ కుంగ్ ఫూ చాంపియన్ షిప్ -2023' పోటీల్లో పాల్గొని ఐదు మెడల్స్‌ను సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం కాచిగూడలో కెప్టెన్ శాంతి స్వరూప్ లీలే, కారాటే కోచ్, మాస్టర్ దామోదర్ నాయక్‌లు ఘనంగా సత్కరించి అభినందించారు.

సీఎం రిలీఫ్‌ఫండ్‌తో పేదలకు భరోసా

అంబర్‌పేట: సీఎం రిలీఫ్‌ఫండ్ పథకంతో పేదల వైద్యానికి చేయూతనిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద అనారోగ్యానికి గురైన గోల్నాకు చెందిన లక్ష్మీకి వైద్యఖర్చుల కోసం ముందస్తుగా మంజూరైన రూ. లక్ష ఎల్‌ఓసీని ఎమ్మెల్యే సోమవారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్‌తో నియోజకవర్గంలోని పేదల వైద్యానికి తనవంతుగా భరోసా కల్పిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు.


ఎల్‌ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

మహాసంపర్క్ అభియాన్‌పై విస్తృత ప్రచారం చేయాలి


మాట్లాడుతున్న బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా

నల్లకుంట: ప్రధాని మోదీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా పార్టీ మైనార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సంపర్క్ అభియాన్‌పై విస్తృత ప్రచారం చేయడంతో పాటు ప్రతి బూత్‌ను పటిష్టం చేసేందుకు బీజేపీ మైనార్టీ విభాగం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బీజేపీ మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో 'ప్రధాని మోదీ ముద్ర, మహా సంపర్క్ అభియాన్'పై విస్తృత స్థాయి సమావేశం జరిగింది. దీనికి హాజరైన అఫ్సర్ పాషా మాట్లాడారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మైనార్టీ మోర్చాను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బూతుల వారీగా మైనార్టీ కార్యకర్తలను గుర్తించి ప్రతి ఒక్క మైనార్టీ కార్యకర్తతో చర్చించి మహాసంపర్క్‌లో భాగంగా వారి వివరాలను సేకరించాలని సూచించారు. మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి సైపుల్లా బల్‌బీర్ సింగ్, రహమతుల్లా, ఐజాక్ రాజ్, సైదులు, అహ్మద్, నిఖత్‌ఫాతిమా, అమీన, అలీ, అబ్బాస్, సమీర్, సర్వర్ తదితరులున్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


చిన్నారులతో మాజీ కార్పొరేటర్ పద్మావతిరెడ్డి

అంబర్‌పేట: చిన్నారులకు చదువుతో పాటు ఆసక్తి ఉన్న అంశాలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని బీఆర్‌ఎస్ మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి తెలిపారు. బాగ్అంబర్‌పేటలోని సాయిబాబా ఆలయం ఆడిటోరియంలో సాయిశృతి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి సంగీత శిక్షణాశిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ ముగించుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లను అందించి అభినందించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, నిర్వాహకులు లక్ష్మణమూర్తి యామిని తదితరులున్నారు.

నృత్య గురువు శిరీషకు స్వర్ణ కంకణ సత్కారం

చిక్కడపల్లి: గత రెండు దశాబ్దాల కాలంలో వందల మంది శిష్యులకు నాట్యంలో ఉత్తమ శిక్షణ ఇచ్చిన టీ.వీ.శిరీషకు త్యాగరాయగాన సభలో జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ నాట్యకళాకారిణి ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ.. శిష్యులకు ఉత్తమగురువు దొరకడం గురువులకు శ్రద్ధగల శిష్యుడు దొరకడం అభినందనీయమన్నారు. కళాపోషకుడు రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన శిరీష శిష్యబృందం స్వర్ణ కంకణం బహుకరించి పూజ చేశారు. నాట్యగురువు రేణుకాప్రభాకర్, న్యూస్ ప్రెజెంటర్ మాధురిదీక్ష, సంస్థ సారథి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.